ఆంధ్ర వార్త
సూక్ష్మమైన ప్రభావవంతమైన సమాచారం
జాతీయ తెలుగు దినపత్రిక
ఆదివారం 12 - 10 - 2025

# జిల్లా ఉల్లి రైతులపై కక్ష సాధింపు చర్యలు మానుకొని వారిని ఆదుకోవాలి



**ఆంధ్ర వార్త మైదుకూరు అక్టోబర్ 11 :** వైసిపి పార్టీ కార్యాలయం లో మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురాం రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఉల్లి రైతులు ఎదుర్కొంటున్న పరిస్థితి చూస్తే బాధ కలుగుతుందని గౌరవంగా బతికే రైతుకు తీవ్ర నష్టం కలుగుతుంటే కూటమి ఎందుకు ..?? రైతులను ఆదుకోలేదు..?? అనేది. అర్థం కావడంలేదని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో ఉల్లి రైతులు ఎదుర్కొనే కష్టాల ను మేము రైతుల పొలాల వద్దకు వెళ్లి ఉల్లి పంటలను పరిశీలించి రైతులు పడే కష్టాలను తెలుసుకొని అధికారులు దృష్టికి తీసుకెళ్లాలని ఉద్దేశంతో ఎంపీ అవినాష్ రెడ్డి వైసీపీ నాయకులం కలెక్టర్ ను కలవడం జరిగిందనిరైతులు ఎదుర్కొంటున్న పరిస్థితులను రిప్రజెంటేషన్ రూపం లో ఫోటోలతో సహా సమర్పించామని ఉల్లి రైతు ఎకరాకు 80 వేల నుండి లక్ష రూపాయల పెట్టుబడి పెట్టి గిట్టుబాటు ధర లేక చేసిన అప్పులు తీరక దిక్కుతోచని పరిస్థితిలో ఉల్లి పంటలను వదిలేసే పరిస్థితి నెలకొందనిఈ నేపథ్యంలో వైసిపి అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆదేశాల మేరకు రైతులకు అండగా ఉంటామని అవసరమైతే దేనికైనా.సిద్ధంగా ఉంటామని అలాగే మార్కెట్ కమిటీ చైర్మన్ రైతులను రెచ్చగొట్టే విధంగా మాట్లాడామని వ్యాఖ్యానించడం మంచి పద్ధతి కాదు.. అని ప్రభుత్వం మీద అధికారులు మీ చేతిలో ఉండి మీ మార్కెట్ కమిటీ లో బోర్డు కొనుగోలు చేస్తామని బోర్డు వేసుకున్నారా..?లేదా చెప్పాలి. రైతులు ఎంత ధయనియస్థితిలో ఉన్నారు అన్నది తాజాగా మైదుకూరు నియోజకవర్గం.. మిట్టమానుపల్లె లో పంటను ఉదాహరణ... అయితే ఉల్లి పంటను కొనుగోలు ధర లేక ఉల్లి గడ్డలను ఆ ఊరి వంకలో వదిలేసుకునే దుస్థితికి వచ్చిందని అందుకు సాక్ష్యం.. వీడియో ఆ ఫోటోలే ఆధారంగా చెప్పుకోవచ్చు అన్నారు.. గత వైయస్ జగన్ పరిపాలనలో క్వింటాలు ఉల్లి 5000 రూపాయలకు కొనుగోలు చేయడం.ఆరోజు అదే మార్కెట్ యార్డులో నేను ఉల్లి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించాను.. రైతులకు క్వింటాల్ 5 వేల రూపాయలతో 5 కోట్ల రూపాయల డబ్బులు చెల్లించాం..కలెక్టర్ ను 1200 రూపాయలతో ఉండి కూడా.. ఎందుకు కొనుగోలు చేయలేదని ప్రశ్నిస్తే డొంక తిరుగుడుగా మాట్లాడుతున్నారు..కర్నూలు జిల్లా రైతులకు హెక్టారుకు 50 వేల రూపాయలు ఇస్తే కడప జిల్లా రైతులు కూటమి ప్రభుత్వానికి కనబడలేదా..?? ప్రభుత్వం జీవో జారీ చేస్తే రాష్ట్రంలోని అందరూ ఉల్లి రైతులకు వర్తించాలి కడప జిల్లా రైతులను పక్షపాతంగా ఎందుకు చూస్తున్నారు..కడప జిల్లా రైతులకు కూడా హెక్టారుకు 50,000 ఇవ్వాలని కలెక్టర్ ప్రతిపాదనలు పంపాముఅన్నారు. కర్నూలు జిల్లా నాయకులు రైతులకు పరిహారం తెచ్చుకున్నప్పుడు కడప జిల్లా నాయకుల కు చేతకాలేదా..కడప జిల్లా రైతులు ఏ పాపం చేసుకున్నారో నాకు అర్థం కావడం లేదు. గత వైసిపి ప్రభుత్వంలో రైతులకు ఏ సమస్య అయినా వచ్చిందా వస్తే వెంటనే పరిష్కారం చూపాము..నియోజకవర్గంలో 72 రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసి వ్యవసాయ శాఖ అసిస్టెంట్ను ఏర్పాటు చేసి రైతు సమస్యలు తీర్చాం.. రైతుల కోసం వ్యవసాయ శాఖ పరిశోధన కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేసామని..రైతులకు ఎరువు కావాలంటే 48 గంటల్లో అందించాం.. వైసిపి ప్రభుత్వంలో అన్ని రకాల రైతులను ఆదుకున్నాం..పసుపు వరి శనగ కంది పంటలను గిట్టుబాటు ధరకు కొన్నాం..ఈ కూటమి ప్రభుత్వంలో కంటి తుడుపు చర్య గా మైదుకూరు నియోజకవర్గం లోని ఐదు మండలాలను కరువు మండలాలుగా పేర్కొన్నారు.కరువు మండలాలకు ప్రభుత్వం ద్వారా ఏ రకమైన ఆర్థిక సహాయమైనా అందించారా..?? చెప్పాలని కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మైదుకూరు నియోజకవర్గానికి దాదాపు 184 కోట్ల రూపాయలు ఇచ్చాము..ఏదైనా పంట నష్టం జరిగితే ఇన్పుట్ సబ్సిడీ కూడా ఏర్పాటు చేశాం.. అది కూడా 20 నుంచి 25 రోజుల్లో 18 కోట్ల రూపాయలు అందించాం.103 కోట్ల రూపాయల ఇన్సూరెన్స్ కూడా మైదుకూరు నియోజకవర్గం రైతులకు అందించాం. కులం మతం ఏ పార్టీ చూడకుండా రైతులకు వారి అకౌంట్లో జమ చేశాం.. ఈ మూడు సంవత్సరాలు మా అవస్థలు ఇంతే అని రైతులు చెబుతున్నారు.కలెక్టర్, ను అడిగాం..త్వరలో వస్తుందని చెప్పారు వస్తే సంతోషం ఒకవేళ ప్రభుత్వం కడప జిల్లా రైతులకు హెక్టార్కు 50,000 ఇవ్వకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.. వైసిపి అధ్యక్షులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉన్న అధికారపక్షంలో ఉన్న రైతు పక్షమే అని అండగా ఉంటాం. మైదుకూరు మాజీ ఎమ్మెల్యే సిటిపుల రఘురాం రెడ్డి కూటమి ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు.

# హెవీడోస్ మందులు వాడుతున్న 300 మంది వ్యాదిగ్రస్త పిల్లలకి నెలకి సరి పడా న్యూట్రిషన్ ఫుడ్ సప్లై చేసిన నిర్మల్ కుమార్

**ఆంధ్ర వార్త , నెల్లూరు అక్టోబర్ 11 :** ముఖ్య అతిథిగా జనసేన నాయకులు కిషోర్ గునుకుల,వారి సతీమణి నెల్లూరు %నూవీజ% డైరెక్టర్ విజయలక్ష్మి,ఇలాంటి పిల్లలకి న్యూట్రిషన్ ఫుడ్ ప్రభుత్వం అందించాలి అనే వారు సంకల్పాన్ని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా గారి తో చర్చించాం... కూటమి నాయకుల సహకారంతో వారి సంకల్పం ముందుకు నడిపిస్తాం.సాటి మనుషిని ప్రేమించే తత్వం మాకు చిన్ననాటి నుంచి నేర్పిన మా గురువు టైటస్ నిర్మల్ కుమార్ చేతుల మీదుగా ఈ బాధితులకు న్యూట్రిషన్ ఫుడ్ అందించిన ప్రతిసారి మా ఆయుష్షు, ఆశయం నాలుగడుగులు ముందుకు వేసినట్లే.

**కిషోర్ గునుకుల-జనసేన**

దాదాపు మూడు సంవత్సరాల నుంచి వ్యాధి పీడిత పిల్లలకు హెవీడోస్ మందులు ఇస్తున్నందున అవి తట్టుకునేందుకు న్యూట్రిషన్ ఫుడ్ సప్లై చేయాలి అనే సంకల్పంతో ప్రతినెలా దాదాపు 300 నుంచి 500 మంది పిల్లలకు న్యూట్రిషన్ ఫుడ్ సప్లై చేస్తున్న అబైడింగ్ హోప్ చర్చ్ నిర్వాహకులు,పూర్వ సర్వోదయ లెక్చరర్ శ్రీ టైటస్ నిర్మల్ కుమార్ ఆహ్వానం మేరకు జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ పౌష్టికాహారం పంపిణీ కార్యక్రమం లో




సీనియర్ జర్నలిస్ట్ నాయకుడు జయప్రకాష్,ట్రాన్జెండర్ నాయకులు అలేఖ్య తదితరులతో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.ఇటువంటి మహత్తర కార్యక్రమాన్ని ముందుకు నడిపించాలంటే ఎంతో సామర్థ్యం కావాలి. ఇంటర్మీడియట్ చదివే రోజుల్లో ఊహ తెలిసే రోజుల్లో ప్రతి మనిషిని ప్రేమగా ఆప్యాయంగా పలకరించటమే కాక స్టూడెంట్స్ కి ఎంతమందికో సహాయ సహకారాలు అందించిన నిర్మల్ కుమార్ ఆదర్శాన్ని మేము ముందుకు నడిపిస్తాం.దీవెనలు అందుకునేందుకు గుడికి చర్చికి మసీదుకి వెతుక్కుంటూ వెల్తాం..నాకు పిలిచిణమరీ దీవెనలు అందిస్తారు మా నిరంమల్ .సాటి మనిషిని ప్రేమించాలి అని పుస్తకాల్లో చూసిన మాటను సత్యంగా ఆయన రూపంలో చూశాం.ఎప్పుడూ కోరిన విధంగానే భగవంతుడు వారికి మానవ జీవితం 100ఏళ్ళు ఉంటే 1000 ఏళ్ళు జీవించే అవకాశాన్ని ఇచ్చి మరింత మందికి సేవ చేసే అవకాశాన్ని ఇవ్వాలని కోరుకుంటున్నాను.ఈ సహాయం ప్రభుత్వ చేపట్టాలి అనేది ఆయన సంకల్పం.పౌర సరఫరాల శాఖా మాత్యులు నాదెళ్ల మనోహర్ కి,జిల్లా పర్యవేక్షకులు వేములపాటి అజయ్ జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా తో ఈ విషయాన్ని ఇప్పటికే పలుమార్లు చర్చించాం.. ఇబ్బందుల్లో ఉన్న ఆర్తులను ఆదుకోవడమే పవన్ కళ్యాణ్ లక్ష్యం వారి ఆశయ సాధనకు కట్టుబడి పని చేస్తాం.. అందరి బాధలు తొలగించే రోజులు ముందున్నాయి ఇబ్బంది సమస్య ఎక్కడున్నా అక్కడ పవన్ కళ్యాణ్ ఉన్నారు తప్పకుండా ఈ వ్యాధి పెడితే పిల్లలు ఎవరైతే ఉన్నారో వారందరికీ కూడా టార్గెట్ సివిల్ సప్లైస్ కింద రాష్ట్రం మొత్తం అందే విధంగా త్వరలో చర్యలు చర్యలు ముందుకు తీసుకెళ్తామని తెలియజేస్తున్నాను..అని తెలిపారు.

# వేంపల్లె లోని రోడ్డు నిర్మాణ పనులు వెంటనే పూర్తి చేయాలి

## ఆమ్ఆద్మీపార్టీ పార్టీ జిల్లా నాయకులు రహమతుల్లా, దాదాపీర్

**ఆంధ్ర వార్త వేంపల్లె అక్టోబర్ 11 :** వేంపల్లె పట్టణంలోని రోడ్డు విస్తరణ పనులు ఎక్కడ ఆగిన పనులు అక్కడే ఆగిపోయాయని ఆమ్ ఆద్మీ పార్టీ కడప జిల్లా కో ఆర్డినేటర్ రహమతుల్లా, జిల్లా ఉపాధ్యక్షులు దాదా పీర్ లు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వ హయాంలో మూడు నెలల ఎన్నికల ముందు మొదలుపెట్టిన పనులు పూర్తి చేయకుండానే వైసిపి ప్రభుత్వం పోగా, ఇప్పుడు ప్రస్తుతం ఉన్న కూటమి ప్రభుత్వం రోడ్డు పనులను మొదలు పెట్టకుండా కాలయాపన చేస్తున్నారని వారు ఆరోపించారు. 8 నెలల ముందే కూటమి ప్రభుత్వం ఏడు కోట్ల రూపాయలు రోడ్డు పనుల కోసం కేటాయించిందని కూటమి నాయకులు గొప్పలు చెప్పుకోగా ఈనాటికీ ఆ ఏడు కోట్ల నిధులను ఎక్కడ ఖర్చు పెట్టారో తెలియని పరిస్థితి నెలకొందని అన్నారు. మరోవైపు




వాహనాలల్లో వెళ్లే ప్రయాణికులు భూలోకంలోనే యమలోకం చూస్తున్నారని ధ్వజమెత్తారు. ఇకనైనా ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు దృష్టిలో పెట్టుకొని రోడ్డు పనులను వేగవంతం చేసే చర్యలు తీసుకోవాలని వేంపల్లి ప్రజల తరుపున, ఆమ్ ఆద్మీ పార్టీ తరుపున టీడీపీ ప్రభుత్వని డిమాండ్ చేస్తున్నామని వారు తెలిపారు . ఈ కార్యక్రమంలో ఆప్ మండల సభ్యులు పీరు బాషా, ఖదీర్, తదితరులు పాల్గొన్నారు.

# గంగిరెడ్డి గారి వివాహం వేడుకలకు హాజరైన ప్రముఖులు





**పెండ్లి మర్రి ఆంధ్ర వార్త అక్టోబర్ 11 :** పెండ్లిమర్రి మండలం పాత సంగటి పల్లె గ్రామంలో ఎంపీటీసీ నాగ మల్లారెడ్డి కుమారుడు వివాహం వేడుకలకు పాత సంగటిపల్లె శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో ఘనంగా వివాహం వేడుకలకు వరుడు శంకర్ రెడ్డి వదువు భారతి లను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి కడప జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే పోచం రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి మాజీ ఉప ముఖ్యమంత్రి అంజిద్ భాష కడప మాజీ మేయర్ సురేష్ బాబు మాజీ ఆర్టీసీ చైర్మన్ మల్లికార్జున్ రెడ్డి వైయస్సార్సీపి పార్టీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సెలింగ్ సభ్యుడు సాయినాథ్ శర్మ కమలాపురం ఇన్చార్జి నరేన్ రామంజులురెడ్డి పెండ్లిమర్రి మండల వైఎస్ఆర్సిపి కన్వీనర్ రమణారెడ్డి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బాలయ్య యాదవ్ కమలాపురం మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఉత్తమారెడ్డి చెన్నూరు ఎంపీపీ సురేష్ యాదవ్ సికేదిన్నె మండల కన్వీనర్ ప్రభాకర్ రెడ్డి వి.ఎన్. పల్లె మండల కన్వీనర్ రఘునాథరెడ్డి మండల నాయకులు సర్పంచులు ఎంపీటీసీలు ఈ వివాహం వేడుకల్లో పాల్గొన్నారు.

# టిడిపి పట్టణ అధ్యక్షుడిగా వేమకుమార్

**ఆంధ్ర వార్త వేంపల్లె అక్టోబర్ 11 :** వేంపల్లె టిటిడి పట్టణ అధ్యక్షుడిగా నామా వేమకుమార్ ను టిడిపి అధిష్టానం ఎకగ్రీవంగా నియమించింది. స్థానిక పట్టణంలోని సంఘం వీధికి చెందిన నామా వేమకుమార్ గత ఎన్నికల్లో టిడిపి పార్టీ కోసం కష్టపడి పని చేయడంతో పాటు పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్ని కార్యకర్తలను ప్రోత్సాహించడం జరిగింది. టిడిపి అధిష్టానం ఇటివల కమిటీలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో నామా వేమకుమార్ ను వేంపల్లె పట్టణ అధ్యక్షుడిగా నియామకం చేస్తూ టిడిపి పార్టీ అధిష్టానం నుండి ఆదేశాలు వచ్చాయి. తనపై నమ్మకం ఉంచి టిడిపి అధిష్టానం ఇచ్చిన పదవికి వన్నె తెస్తానని పట్టణ అధ్యక్షుడు నామా వేమకుమార్ తెలిపారు. తనకు పదవి వచ్చేందుకు కృషి చేసిన టిడిపి పులివెందుల నియోజకవర్గ ఇంచార్జ్ బీటెక్ రవీంద్రనాథ్ రెడ్డి కి, మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి, మండల కన్వీనర్ రామముని రెడ్డి, రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్, టిడిపి కార్యకర్తలకు, నాయకులకు కృతజ్ఞతలు అన్నారు. అందరి సహకారంతో పార్టీ అభివృద్ధి కోసం పని చేస్తానని తెలిపారు. ప్రతి టిడిపి కార్యకర్త పార్టీ అదేశించిన కార్యక్రమాల్లో పాల్గొన్ని విజయవంతం చేసేందుకు సహకరించాలని కోరారు.



# సీతారాముల కళ్యాణం నిర్వహిస్తున్న అర్చకులు, గ్రామస్తులు

## ఘనంగా సీతారాముల కళ్యాణం







**ఆంధ్ర వార్త , వరికుంటపాడు అక్టోబర్ 11 :** వరికుంటపాడు మండల పరిధిలోని తూర్పు రొంపి దొడ్ల గ్రామంలో వెలసి ఉన్నటువంటి శ్రీ మానసా దేవి అమ్మవారి ఆలయంలో శనివారం కాలస్వరూప చౌరీ శాంతి వ్రత మహోత్సవం, చల్లా మాల కొండయ్య, రమణమ్మ దంపతుల 90 వసంతాల వేడుకల సందర్భంగా ఆలయంలో శ్రీ సీతారాముల కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆవాహిత హోమాలు, మహా పూర్ణాహుతి, షోడశదానాలు, సహస్ర చిద్ర , కలశాభిషేకము, శ్రీ సీతారాముల కళ్యాణము, కుమారులచే పాదపూజ, పుష్పార్చన, మహాదా ఆశీర్వాదం, తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలలో మండలంలో నుండి వేలాది మంది భక్తులు పూజల్లో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు అయ్యారు. ఈ పూజా కార్యక్రమాలలో టిడిపి మండల కన్వీనర్ చంద్ర మధుసూదన్ రావు, మండల వైస్ ఎంపీపీ దేవనబోయిన మధు, పొద మాధవరావు, తదితర నాయకులు ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ మానసా దేవి అమ్మవారిని ప్రత్యేక పూలతో అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు.

# రంగనాయుడుపల్లి విశ్రాంత సీనియర్ పాత్రికేయుడు మృతి

## సంతాపం తెలిపిన పలువురు వైసీపీ, కూటమి నాయకులు, పాత్రికేయులు




**ఆంధ్ర వార్త , సీతారామపురం(అక్టోబర్ 11) :** సీతారాంపురం మండలం రంగనాయుడుపల్లి గ్రామానికి చెందిన విశ్రాంతి సీనియర్ పాత్రికేయుడు తురక రమణయ్య(51) శనివారం హఠాత్తుగా మరణించారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. వైసీపీ మండల కన్వీనర్ చింతంరెడ్డి సుబ్బారెడ్డి, వైస్ ఎంపీపీ బసిరెడ్డి కృష్ణారెడ్డి మరియు మండల టీడీపీ మాజీ కన్వీనర్ ముత్తంశెట్టి చెన్నకేశవులు, యూటీఎఫ్ నాయకులు ఎడమ తిరుపతయ్య, పలువురు పాత్రికేయులు , కూటమి నేతలు పరామర్శించి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఆయన లేని లోటు తీరనిదని పలువురు వ్యాఖ్యానించారు.ఎవరితో వివేదాలు, విమర్శలు లేని వ్యక్తి, అందరికీ ఆప్తుడనీ కితాబు పలికారు. దీంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# ట్రాఫిక్ రూల్స్ అతిక్రమిస్తే చర్యలు

## ఎస్ఐ తిరుపాల్ నాయక్




**ఆంధ్ర వార్త వేంపల్లె అక్టోబర్ 11 :** వాహనదారులు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ కచ్చితంగా పాటించాలని, అతిక్రమిస్తే చర్యలు తప్పవని ఎస్ఐ తిరుపాల్ నాయక్ హెచ్చరించారు. శనివారం స్థానిక పట్టణంలోని కడప రోడ్డు, తదితర ప్రాంతాల్లో వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ తిరుపాల్ నాయక్ మాట్లాడుతూ చట్టాలపై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరమని, అందుకు అనుగుణంగా నడుచుకోవాలని అన్నారు . మద్యం సేవించి నడపడం, మైనర్ లకు వాహనాలు ఇవ్వడం చట్టరీత్యా నేరమన్నారు. అలాగే సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం ప్రమాదకరమన్నారు. వీటి పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఇంటి నుంచి బయటకు వచ్చే సందర్భాల్లో వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించి, వాహన పత్రాలు, తమ లైసెన్స్ కలిగి ఉండాలని వాహనదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ఐ భాస్కర్ రెడ్డి, కానిస్టేబుల్ శ్రీనాథ్ రెడ్డి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కడప నగరంలోని వై.ఎస్.ఆర్ సర్కిల్ వద్ద "స్టాప్, వాష్ అండ్ గో " కార్యక్రమం


## జిల్లా ఎస్పీ ఆదేశాలతో కార్లు, వాహనాల డ్రైవర్లకు నీళ్లతో ముఖం కడిగించి పంపిన పోలీసులు




**ఆంధ్ర వార్త కడప బ్యూరో అక్టోబర్ 11 :** తెల్లవారుజామున నిద్ర మత్తులో జరిగే రోడ్డు ప్రమాదాలు నియంత్రించాలనే సంకల్పంతో జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ జిల్లాలోని జాతీయ రహదారులపై లి"స్టాప్, వాష్ అండ్ గో " కార్యక్రమం నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో కడప ట్రాఫిక్ ఎస్పై జయరాములు పర్యవేక్షణలో పోలీసులు నగరంలోని చెన్నై-కర్నూల్ నేషనల్ హైవే పైన, వై.ఎస్.ఆర్ సర్కిల్ వద్ద అర్థరాత్రి నుండి తెల్లవారుజాము వరకు లి"ఫేస్ వాష్ అండ్ గో " కార్యక్రమం నిర్వహించారు.జాతీయ రహదారిపై వెళ్తున్న కార్లు, లారీలు, బస్సులు, వ్యాన్లు, తదితర వాహనాల డ్రైవర్లకు నీళ్లతో ముఖం కడిగించి పంపించారు. నిద్ర మత్తు నుండీ తేరుకునేలా ఫేష్ వాష్ తో పాటు కొంచెం టీ కూడా తాగమని పోలీసులు తెలియజేశారు. లారీలు, కార్లు, వ్యాన్లు, బస్సులు, తదితర వాహనాలు నడిపే సమయంలో తమ కుటుంబ సభ్యుల గురించి ఆలోచించి ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలని డ్రైవర్లకు పోలీసు అధికారులు సూచించారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణ అందరి బాధ్యతగా గుర్తించి రోడ్డు సేఫ్టీ నిబంధనలు పాటిస్తూ సురక్షిత ప్రయాణం చేయాలని సూచించారు.

# శతజయంతి విజయదశమి ఉత్సవాలు విజయవంతం చేయండి

## రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్



**ఆంధ్ర వార్త పులివెందుల అక్టోబర్ 11 :** పులివెందుల పార్నపల్లి రోడ్డు నందు శ్రీ సరస్వతి విద్యా మందిరంలో ఆదివారం రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆధ్వర్యంలో శతజయంతి విజయదశమి ఉత్సవాలను విజయవంతం చేయాలని హిందూ బంధు, మిత్రులకు ఆహ్వానం పలుకుతూ పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా యమ్. దినేష్ గుప్తా,ప్రదాన కార్యదర్శి శ్రీ సరస్వతి విద్యామందిరం పక్త మహేష్, జిల్లా ప్రచారక్,భవదీయ సర్వేశ్వరరెడ్డి ఖండ కార్యవాహ, తదితరులు హాజరవుతారని తెలిపారు.వివరాలకు భాస్కర్ బాబు - 9676317779, ఈ సందర్భంగా ఆర్ఎస్ఎస్ వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా గత 100 సంవత్సరాలుగా 81వేల శాఖల ద్వారా లక్షలాదిమందిని దేశభక్తి, క్రమశిక్షణ గల వ్యక్తులుగా ఆర్ఎస్ఎస్ ఆర్ ఎస్ ఎస్ తీర్చిదిద్దుతున్నది. మన హిందూ సమాజం అనేక వందల సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న అయోధ్య రామాలయ నిర్మాణంలో మరియు అయోధ్య రామ పూజిత అక్షితలను ఇంటింటికి చేర్చడంలో సంఘ కార్యకర్తల కృషి మరువలేనిది.సంఘం స్థాపించి 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సర్ సంఘచాలక్ ఆర్ ఎస్ ఎస్ చీఫ్ ఇచ్చిన పిలుపును అందుకొని చిట్టచివరి గ్రామంలో కూడా హిందూ ధర్మం కోసం - దేశం కోసం పనిచేసే హిందువులను కలపడం కోసం ప్రతి గ్రామం ప్రతి బస్తీలో ఉన్న ఇంటింటికీ సంఘ్ ను పరిచయం చేయాలనే యోజనతో శతాబ్ది కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. దానిలో భాగంగా ఈ విజయదశమికి మన ఉప మండలం బస్తీలో జరిపే విజయదశమి ఉత్సవంలో మనమందరం గణవేష్ ఆర్ ఎస్ ఎస్ యూనిఫామ్ ధరించి పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాము.

# చెరువును తలపిస్తున్న ప్రధాన రహదారి



**ఆంధ్ర వార్త తొండూరు అక్టోబర్ 11 :** పులివెందుల నియోజకవర్గం లోని తొండూరు మండల పరిధిలోని ఇనగలూరు గ్రామంలోని మెయిన్ రోడ్డు నుంచి కిలోమీటర్ మేర గుంతలమయం గా ఉంది దీంతో రోడ్లపై ప్రయాణమంటే ప్రజలకు ప్రత్యక్ష నరకంగా మారింది. తాజాగా కురుస్తున్న చిన్నపాటి వర్షాలతో రోడ్లన్నీ నీటి కుంటలను తలపిస్తున్నాయి. ఇప్పుడే ఇలా ఉంటే భారీ వర్షాలు కురిస్తే రోడ్లపై ప్రయాణం చేయడం అత్యంత ప్రమాదకరంగా ఉంటుందని వాహనాల్లో ప్రయాణించే ప్రయాణికులు ఆందోళన వ్యక్తపరుస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తాత్కాలిక మరమ్మతులు కాకుండా శాశ్వత పరిష్కారం చేయాలని వాహనచోదకులు కోరుతున్నారు.

